ప్రజాశక్తి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025

12 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ఆపరేషన్ 'స్వర్ణ'

స్వర్ణముఖి అక్రమ కట్టడాలు కూల్చివేత

తిరుపతి చుట్టూ రింగ్‌రోడ్డు

మీడియాతో తుడా ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

స్వర్ణముఖి నదీ పరీవాహక ప్రాంతంలో గత ప్రభుత్వం అక్రమ కట్టడాలు నిర్మించి పెద్దఎత్తున డబ్బులు గుంజుకుందని, వాటిని కూల్చేసేందుకు ఆపరేషన్ స్వర్ణ ప్రారంభిస్తున్నట్లు తుడ ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి చెప్పారు. సోమవారం తుడా ఛాంబర్‌లో తన వంద రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి మండలం తొండవాడ గ్రామం నుంచి స్వర్ణముఖి నది తిరుపతి, తిరుచానూరు, తిరుపతి రూరల్, శ్రీకాళహస్తి వరకు అక్రమ నిర్మాణాలను ఆపరేషన్ స్వర్ణ పేరుతో తొలగిస్తున్నట్లు వెల్లడించారు. డ్రోన్ సాయంతో సర్వే నిర్వహించి స్వర్ణముఖి పరివాహ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామన్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారి పైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తొండవాడ గ్రామం ముక్కోటి వద్ద భూమి పూజ చేసి అక్కడి నుంచి ఆపరేషన్ స్వర్ణ చేపడతామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉన్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి 550 కోట్లు తినేశారని ఆరోపించారు. వైసిపి హయాంలో విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు వేసి వ్యాపారం చేసుకున్నారని, ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోడానికి జూన్ 31 వరకు గడువు ఇచ్చామన్నారు.

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఐదు కొత్త మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేయనున్నట్లు చెప్పారు. తిరుపతి చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గుతుందన్నారు. ముందుగా మహిళా యూనివర్సిటీ నుంచి ఉప్పరపాలెంకు 100 అడుగుల రోడ్డు విస్తరణ చేయనున్నామని వెల్లడించారు. తర్వాత మంగళం నుంచి శెట్టిపల్లి పద్మావతి ఫ్లోర్ మిల్ వరకు చేపడతామన్నారు. ఎనిమిది కోట్లతో అవిలాల చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. చెన్నాయగుంట, మంగళం, పేరూరు చెరువు అభివద్ధి చేయడానికి ప్రణాళికను తయారు చేశామన్నారు. చెరువులను అభివద్ధి చేయడం వల్ల తిరుపతి నగరానికి నీటి సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉందన్నారు. తుడా ఆదాయ వనరులను పెంచుకునేందుకు 300-350 ఎకరాల భూమిని గుర్తించామని, భూసేకరణ చేసి పిపి పద్ధతిలో అభివృద్ధి చేస్తామన్నారు. తుడా టవర్స్‌కు కమిషన్లు తీసుకుని అడ్డంకిగా మారారన్నారు. 13 అంతస్తుల నిర్మాణం చేయాల్సి ఉండగా, 12కు తగ్గించారన్నారు. చెన్నయ్ ఐఐటి నిపుణులతో తుడ టవర్స్ నాలుగు బెడ్‌రూములను రెండు బెడ్‌రూమ్‌లుగా మార్చనున్నట్లు చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, ఇప్పటివరకూ 90శాతం పరిష్కారం అయ్యిందని, మరో పది శాతం ఉందని చెప్పారు.

7న సిఫార్సు లేఖలు రద్దు

ప్రజాశక్తి - తిరుమల

సెప్టెంబర్ 7న ఆదివారం చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 3.30 నుంచి 8వ తేదీ ఉదయం 3 గంటల వరకు శ్రీవారి ఆలయాన్ని మూసివేయనున్న విషయం విదితమే. ఈ కారణంగా ఏడో తేదీ విఐపి దర్శన సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టిటిడి పేర్కొంది. ఈ కారణంగా సెప్టెంబర్ 8వ తారీఖు దర్శనం కొరకు 7వ తేది వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. 8వ తేది నేరుగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులను మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతించనున్నారు. అదేవిధంగా 7వ తేదిన శ్రీవాణి ఆఫ్ లైన్ దర్శనాల సమయాన్ని మధ్యాహ్నం 1 గంటకు మార్పు చేయడం జరిగింది. సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా సెప్టెంబర్ 15వ తేదిన వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

16 నుంచి శెట్టిపల్లి భూములకై నిరవధిక దీక్ష

పరిష్కరించుకుంటే భూస్వాధీనానికి పోరాటం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించకుండా దశాబ్దాలుగా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాల తీరును ఎండగడుతూ పోరాడి సాధించుకుందామని అఖిల పక్షం పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 16 నుంచి శెట్టిపల్లి భూములకై నిరవధిక దీక్ష చేస్తామని ప్రకటించింది. అప్పటికీ కూటమి ప్రభుత్వం స్పందించకుంటే భూస్వాధీనమే తమ చివరి ఆయుధమని తీర్మానించారు. యశోదనగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికష్ణ, వైయస్సార్సీపి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి, ఆర్పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య, డీఎంసీ భాస్కర్, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు ప్రసంగించి, అఖిలపక్ష ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకటించారు. శెట్టిపల్లి ఇనాం గ్రామం కాబట్టి కొనుగోలుదారులకు, సాగుదారులకు భూమిపై పూర్తి హక్కు కావాలంటే నాటి ప్రభుత్వ పెద్దలు ల్యాండ్ పూలింగ్ చేయాలన్నారు. పైడిపల్లి గ్రామం లాగా ఉచితంగా క్రమబద్ధీకరించమంటే అంగీకరించలేదని అన్నారు. రైతుల వద్ద డెబ్బై శాతం భూమి, ఫ్లాట్ దారుల వద్ద 50శాతం భూమిని ఒత్తిడి చేసి బలవంతంగా 2019లో తెలుగుదేశం ప్రభుత్వం లాక్కున్నదని గుర్తు చేశారు. సమస్య తీరిపోతే బాగుంటుందని భావించిన బాధితులు మనసు చంపుకొని అంగీకరించారని, 2019 సంవత్సరంలో జీవో నెంబర్ 173 విడుదల చేశారు. అయితే వెంటనే ప్లాట్లు వేసి బాధితులకు కేటాయించకుండా ఎన్నికల సాకు చూపి మోసం చేశారని అన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించిందని, బాధితులు

పోరాట కమిటీ నాయకులు కలిసి పోరాడిన ఫలితంగా ప్రొసీడింగ్స్ ఇచ్చారు, తప్ప ప్లాట్లు కేటాయించలేదన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాడి ప్లాట్లు సాధించుకుందామని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా పైడిపల్లికి న్యాయం చేసినట్లు శెట్టిపల్లి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పైసా పైసా కూడ బెట్టి కొనుగోలు చేసి ప్రభుత్వానికి కోట్లు లాభం చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములపై మీ పెత్తనం ఏంటని అన్నారు. లాభం మీకు బాధలు మాకా అని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాలుగా రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, మంత్రులు, ముఖ్యమంత్రులు, అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగినా పట్టించుకోలేదన్నారు. శెట్టిపల్లి ప్లాట్ల బాధలను కన్వీనర్ ఎ.రాధాక్రిష్ణ, రైతుల తరపున బత్తెనబాబు వారి బాధలను వివరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రమణ్యం, ఎన్ మాధవ్, పి బుజ్జి, ఆర్ లక్ష్మి, ఎండి శ్రీనివాసులు, ఎం జయంతి, పి చిన్న, జి బాలసుబ్రమణ్యం, పద్మ, శివ, తంజావూరు మురళి, సిపిఐ నాయకులు రాధాకష్ణ, ఎండి రవి, వెంకటేష్, శివ, బాల, వైఎస్ఆర్సిపి మల్లం రవిచంద్ర రెడ్డి, నాయకులు వాసు యాదవ్, రాజా, నాగిరెడ్డి, బొమ్మగుంట రవి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో చేసిన తీర్మానాలు

- 2వ తేదీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సామూహిక వినతి.
- 4వ తేదీ జరిగే క్యాబినెట్లో శెట్టిపల్లి సమస్య గురించి చర్చించకపోతే, ఆరవ తేదీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కరపత్రం తీసుకొచ్చి, ఊరు మొత్తం పంపిణీ.
- 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు తుడా కార్యాలయం వద్ద సమస్య పరిష్కారానికై బాధితులు నిరసన దీక్షలు.
- 15, 16 తేదీలలో 48 గంటల పాటు అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు నిరావధిక నిరసన దీక్షలు.
- అప్పటికీ పరిష్కారం కాకపోతే ఆ తరువాత భూముల్లోకి వెళ్లాలి.

వందశాతం 'వైకల్య' వేదన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'వికలాంగుల వ్యథ'కు వేదికగా నిలిచింది. ప్రతి అర్జీదారునికి సకాలంలో పరిష్కారం చూపాలని జాయింట్‌కలెక్టర్ శుభంబన్సల్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్ లతో కలిసి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి 108, పంచాయతీరాజ్‌కు సంబంధించి 14 అర్జీలు వచ్చాయి. పాపానాయుడుపేట కుర్రకాల్వకు చెందిన ఎన్‌పి షాజహాన్‌కు రూ.12వేల రూపాయల విలువ చేసే ట్రైసైకిల్‌ను విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా అందజేశారు.

100 శాతం వైకల్యం ఉన్నా...: లక్ష్మీప్రియ, తిమ్మినాయుడుపాలెం, కరకంబాడి

తన బిడ్డకు 100 శాతం వైకల్యం ఉందని అధికారులు సదరం సర్టిఫికెట్లు జారీ చేశారని, అయితే ఇటీవల జరిగిన పున్న పరిశీలనలో 90 శాతం ఉన్నట్లుగా మళ్లీ సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు. నాకు గతంలో 88 శాతం వైకల్యం ఉంటే ఇప్పుడు 85 శాతానికి తగ్గిస్తూ సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు. ఇప్పుడు మా ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.6 వేల రూపాయల చొప్పున పింఛను ఇస్తున్నారు. నాకు భర్త దూరమయ్యాడు. లా చదువుకున్న నాకు ఉద్యోగం చేయాలని ఉంది. నా బిడ్డకు రూ.15 వేలు పింఛను ఇస్తే నా కుటుంబ పోషణకు చూసుకుంటూ నా బిడ్డను చదివించుకుంటాను.

నాకు రూ.15 వేలు పింఛను ఇవ్వండి.... : అశోక్, గుణపాడు గ్రామం, చిట్టమూరు

నాకు 100 శాతం వైకల్యం ఉంది. కానీ నాకు రూ.15 వేల రూపాయల పింఛను ఇవ్వడం లేదు. అధికారులకు ఎన్నిసార్లు అర్జీ పెట్టిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు నా వైకల్యం శాతాన్ని గుర్తించి తదనగుణంగా పింఛను మంజూరు చేయండి.

గన్నేరుపప్పు తిని కలెక్టరేట్ కు వచ్చిన యువతి

తన కుటుంబంలో భర్తతో ఏర్పడిన వివాదాల కారణంగా న్యాయం చేయాలంటూ ఎన్నిసార్లు అధికారులను ప్రాధేయపడిన పరిష్కారం చూపలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ కు తన ఆవేదనను చెప్పుకుంటూ తిరుపతి నగర పరిధిలోని యాదవ కాలనీకి చెందిన వివాహిత ఇందు ఒకసారిగా కుప్పకూలిపోవడంతో కలెక్టరేట్లో కలకలం రేగింది. ఏమైందో పరీక్షించాలని అక్కడే ఉన్న డిఎం అండ్ హెచ్ వో బాలకష్ణ నాయక్ ను పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ చెప్పారు. అపస్మారక స్థితిలో ఉన్న వివాహిత ఇందును ప్రభుత్వాధికారుల వాహనంలో హుటాహుటిన రుయా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపినట్లుగా సమాచారం.

'భిక్షాటనే' జీవనాధారం..!

భార్యాభర్త ఇద్దరూ వికలాంగులే..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆయన పేరు కె.వెంకటేశ్వర్లు.. ఆమె పేరు కె.ప్రియ.. ఇద్దరూ వికలాంగులే.. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.. వీరికి ఏడాది వయస్సున్న బాబు.. జీవనాధారం లేక, వేరే ఆదాయం లేక భిక్షాటన చేసి పొట్ట నింపుకుంటున్నారు.. గత ప్రభుత్వంలోనూ, కూటమి హయాంలోనూ వీరికి పింఛన్ అందలేదు. అదేమని అడిగితే ఏవేవో కుంటిసాకులు చెబుతూ దాటవేస్తూ వచ్చారు. ఇప్పటికి కలెక్టరేట్‌కు వైసిపి హయాంలో రెండుసార్లు, కూటమి హయాంలో మూడుసార్లు వచ్చారు. అర్జీలు ఇచ్చారు.. పింఛన్ మాత్రం అందలేదు. వారి ఆవేదన వారి మాటల్లోనే...

మాది తిరుపతి జిల్లా పాకాల మండలం పూలగట్టువారిపల్లి. చిన్నతనంలో అమ్మానాన్నను కోల్పోవడంతో బతుకుదెరువు నిమిత్తం చదువుమానేసి లారీ క్లీనర్‌గానూ, డ్రైవర్‌గానూ పనికివెళ్లేవాడిని . ఏడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు కోల్పోయాను.. అప్పటినుంచి కర్రసాయంతోనే నడుస్తూ నా పనులు నేను చేసుకోగలుగుతున్నాను. మొదట్లో బంధువులు అంతోఇంతో పెట్టేవారు. పుట్టుకతోనే చేయి అవిటితనంతో ఉన్న ప్రియ చీరాల నుంచి బతుకుదెరువు నిమిత్తం తిరుమలకు వచ్చారు. డ్రైవర్‌గా ఉన్నపుడు ప్రియతో పరిచయం ఏర్పడింది. యాక్సిడెంట్‌లో కాలు పోయిన తరువాత ఇద్దరం పెళ్లి చేసుకున్నాం. మాకు ఓ బాబు పుట్టాడు. సొంత ఊరైన పాకాలలో తలదాచుకునేందుకు జానెడు స్థలం లేదు. సొంత ఊరిలో 1500 రూపాయలు బాడుగ కట్టి బతుకుతున్నాం. పాకాల రైల్వేస్టేషన్, టౌన్ సమీపంలో ఉండడంతో రోజూ అక్కడకు వెళ్లి అడుక్కుంటున్నాం. వచ్చిన దాంతోనే అద్దె కట్టుకుంటూ పొట్టనింపుకుంటున్నాం. వెంకటేశ్వర్లు ప్రమాదం జరగకముందు బంధువులతో కలసి ఉండడంతో వారి రేషన్‌కార్డులో ఉన్నాడు. ప్రియ వారి పుట్టింటి రేషన్‌కార్డులో ఉంది. ఏడేళ్లుగా వీరి రేషన్‌కార్డు మార్చుకోలేదు. పింఛన్ వస్తుందని తెలిసిన వాళ్లు చెప్పడంతో పాకాల తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలకు వెళ్లి పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్నాం. ఇప్పటికీ పింఛన్ మాత్రం రాలేదు. మూడు నెలల క్రితం తిరుపతి కలెక్టరేట్‌లో అర్జీ ఇవ్వడంతో 'మీ రేషన్‌కార్డులో ఓ వ్యక్తికి కారు ఉందని, ఈ కారణంగానే మీకు పింఛన్ రాదు' అని తేల్చి చెప్పారు. ప్రత్యేకంగా రేషన్‌కార్డు తీసుకోవాలని, తామే ప్రత్యేక రేషన్‌కార్డు ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అయితే ఇప్పటికీ వారికి ప్రత్యేక రేషన్‌కార్డు రాలేదు. ఈ కారణంగా వికలాంగుల పింఛన్ అందలేదు. ప్రస్తుతం మా బిడ్డ పెరిగి పెద్దయితే చదివించుకోవాలంటే ఎంతోకొంత పింఛన్ ఆదరువుగా ఉంటుంది. అధికారులు స్పందించి పింఛన్ ఇప్పించాలి.

నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

ప్రజాశక్తి-కోట : మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 8.30 గంటలకు కోట క్రాస్ రోడ్‌లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పించనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొనాలని కోరారు.

'ఇందు'కు న్యాయం చేయాలి

కలెక్టర్‌కు ఐద్వా వినతి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మహిళకు న్యాయం చేయాలని ఐద్వా నాయకురాళ్లు డిమాండు చేశారు. కలెక్టర్ ఆఫీస్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా అర్జీ ఇవ్వడానికి వచ్చిన మహిళ మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేసి రుయా హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న ఇందును ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎం జయంతి, కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి ఆమెని సోమవారం పరామర్శించారు. ఐరాల మండలం జంగాల పల్లికి చెందిన శరత్ కుమార్ రెడ్డి తిరుపతి యాదవ వీదికి చెందిన ఇందును నాలుగు సంవత్సరాల క్రితం గుడిలో పెళ్లి చేసుకుని, యాదవ వీధిలోనే కాపురం ఉంటున్నారు. మూడు నెలల క్రితం అతను వాళ్ల కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటికి తీసుకొని వెళతానని నమ్మించి సొంత ఊరికి వెళ్లాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు రాలేదు. కుటుంబ సభ్యులను కలవాలని ప్రయత్నం చేయగా శరత్ కుమార్ రెడ్డి అన్న 'మా ఊరిలోకి వస్తే చంపేస్తాను..!' అని బెదిరిస్తున్నాడన్నారు. ఇప్పటికి కలెక్టర్ ఆఫీస్ కి నాలుగు సార్లు తిరిగానని, ఎస్పీ ఆఫీస్ కి, దిశ పోలీస్ స్టేషన్ కి చెప్పు అరిగేలాగా తిరుగుతున్నా పోలీసులు తనకు న్యాయం చేయలేదన్నారు. నాకు దిక్కు ఎవరు లేరని, అందుకే ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డానని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసి బాధిత మహిళకు కలెక్టర్ , ఎస్పీ న్యాయం చేయాలని ఐద్వా జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఇందుకు న్యాయం జరిగే వరకూ ఐద్వా ఆమె అండగా నిలబడుతుందని తెలిపారు.

వినాయక నిమజ్జనంలో ఘర్షణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: వినాయక నిమజ్జనం ఆ గ్రామంలో కలకలం రేపింది. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం గ్రామంలో వైస్ సర్పంచ్ చిరంజీవిపై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేశారు. పోలీసుల కథనం మేరకు... దుర్గ సముద్రం గ్రామంలో ఆదివారం రాత్రి గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆ గ్రామ వైస్ సర్పంచి చిరంజీవికి, గ్రామంలోని కొంతమంది యువకులకు చిన్న ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామస్తులు కలగజేసుకొని సర్దుబాటు చేశారు. అనంతరం తిరిగి వస్తుండగా చిరంజీవి కుటుంబ సభ్యులతో మరోసారి ఘర్షణలు జరిగాయి. సోమవారం ఉదయం గ్రామ పెద్దలు సర్దుబాటు చేసిన మరోసారి గొడవలు జరిగాయి. అదే గ్రామానికి చెందిన హరీష్, జగదీష్, విజయ్, ప్రసాద్, మహేష్, గాజుల రవితోపాటు కొంతమంది చిరంజీవి ఇంటి పై దాడికి దిగారు. కర్రలతో కొట్టుకున్నారు. ఈ గొడవ లో చిరంజీవితో పాటు విజయ్, మహేష్, హరీష్ రాజ కుమార్, రాజమోహన్ లకు గాయాలయ్యాయి. గాయపడిన ఆరుగురిని రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని గ్రామస్తులను వారించారు. గ్రామంలో శాంతిభద్రతల కోసం పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు. దాడి చేసిన వారి కోసం పోలీసులు గాలింపులు చేపట్టారు.

తిరుపతిని గంజాయి రహిత ప్రాంతంగా కాపాడాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో రోజురోజుకూ శాంతి భద్రతలకు క్షీణిస్తున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తిరుపతిని ప్రశాంత నగరంగా ఉంచుకోవడానికి ప్రజలంతా ఒక్కటవాలని సిపిఐ ,సిపిఎం ,సిపిఐ (ఎంఎల్) డెమోక్రసీ పార్టీ నేతలు వీ నాగరాజు ,చిన్నం పెంచలయ్య పిలుపు నిచ్చారు. సోమవారం యశోద నగర్‌లోని సిపిఎం కార్యాలయంలో వారు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగరం ఎంతో ప్రాచుర్యం కలిగిన ఆధ్యాత్మిక నగరం విద్యా నగరం యాత్ర నగరంగా పేరున్నా రోజు రోజుకి రౌడీలు గుండాలతో తిరుపతి నగరం ఒక భయానక వాతావరణం ఏర్పడుతున్నదని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన చెందారు . ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు రౌడీల కు గుండాలకు వంత పాడుతూ వత్తాసు పలుకుతూ ప్రజలను భక్షిస్తున్నారని వారు అన్నారు. పేరుకే ఆధ్యాత్మిక నగరమే కానీ నగరం మొత్తం నేరగాళ్ల తో నిండిపోయి నేరగాళ్ళ అడ్డగా ఉంటున్నదని అందులో భాగంగానే విచ్చలవిడిగా గంజాయి ,కొకైన్ , హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా అమ్ముకుంటూ యువతను పెడదారి పట్టిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. గంజాయి మత్తులో శనివారం రాత్రి ఒక యువకుడు హత్యకు గురైనాడని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు .

కరపత్రాలు విడుదల చేస్తున్న వామపక్షాల నాయకులు

తిరుపతి చుట్టుపక్కల భూమి విలువ పెరిగి పోతుండడం తో భూ కబ్జాలు విపరీతంగా పెరగడం రాత్రికి రాత్రే షెడ్లు నిర్మించడం అడ్డొచ్చిన భూ యజమానులను దౌర్జన్యంగా దాడులు చేయడం మామూలుగా మారిపోతోందన్నారు. ఈ విషయాలన్నీ పోలీసులకు తెలిసినా చూసి చూడనట్టు, పట్టించుకోకుండా వ్యవహరించడం వల్ల తిరుపతి ప్రశాంతతకు భంగం వాటిల్లుతోందన్నారు. దీనిపై వామపక్ష పార్టీలు చేస్తున్న పోరాటానికి తిరుపతి ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్, కే రాధాకృష్ణ, ఎండి రవి, శివ, ఆర్ బలరాం, సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్, బంజిజ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టిటిడి ఉద్యోగి మృతి

ప్రజాశక్తి- ఏర్పేడు: రోడ్డు ప్రమాదంలో టిటిడి ఉద్యోగి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఏర్పేడు మండలం, రాజుల కండ్రిగకు చెందిన పి మునీంద్ర బాబు (59) టిటిడి ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ ఉద్యోగి గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంలో విధులకు వెళుతుండగా టిసిఎల్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో ఓ పందె ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో మునీంద్రబాబు కింద పడడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి కుమార్తె షాలిని (వివాహిత), కుమారుడు దిలీప్, భార్య లక్ష్మి ఉన్నారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఏర్పేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లర్‌కు ఐదేళ్ల జైలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలుశిక్షతో పాటుగా రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నర సింహమూర్తి సోమవారం తీర్పు నిచ్చారు. టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బా రాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను కోర్టు వారికి సమర్పించడంతో నిందితులకు శిక్షలు పడుతున్నాయని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. క్రైమ్ నెంబరు 22/2016 కేసులో నిందితుడు తిరుపతి జిల్లా పెరుమాళ్ళపల్లి బీట్ టీఎన్ పాలెం సెక్షన్ పరిధిలో అరెస్ట య్యాడన్నారు. ఈ వ్యక్తి తమిళనాడుకు చెందిన అన్బు కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సదరు స్మగ్లరుకు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు. నిందితుడిని నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS OF TIRUPATI
ARC.No. 18/2025

M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati
Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mr.G.Karunakar Reddy & Others ...Opponents

Notice to Opponents 2 & 6

Opp.No.2: Mr.Pothireddy Venkata Reddy, S/o P.Venkatapathi Reddy, H.No.20-5-13/E, Sanjay Gandhi Colony, Korlagunta, Tirupati, Tirupati District (Business Address: Prop. M/s Victory Enterprises, No.239/1, Tirumala Reddy Nagar, Karakambadi Road, Tirupati, Tirupati District)
Opp.No.6: Mr.Balireddy Subramanyam Reddy, S/o B.Narayana Reddy, H.No.19-12/1-195, 6th Cross, Kesavayanagunta, Tirupati, Tirupati District (Business Address: MG.Part.M/s Sri Lakshmi Balaji Agencies, No.165/5, Near Thriveni Hospital, Pudipatla (V), Tirupati District)

Please take notice that the above Dispute is posted to **04-10-2025** for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.

Hearing Date: 04-10-2025

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS OF TIRUPATI
ARC.No. 4/2025

M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati
Rep.by its Manager/Foreman ...Disputant
V/s
Mr.N.Nagaraju & Others ...Opponents

Notice to Opponents 4, 6 & 7

Opp.No.4: Mr.Cheekatipalli Ramesh, S/o C.Gangaiah, W/as Junior Assistant, O/o District Treasury Office, Chittoor, Chittoor District. (Residing at Quaters No.128, C Type, Ramnagar (TTD), Trupati, Tirupati District)
Opp.No.6: Mr.Moglli Chennakesavulu, S/o M.Namadev, Plot No.43A, 2nd Floor, Bank Colony, Pudipatla, Tirupati, Tirupati District), (Business address: M/s Adicto Mens Wear, # 145, T.K.Street, Tirupati, Tirupati District)
Opp.No.7: Mr. Sudda Murugesan, S/o S.Nagaiah, W/as School Assistant, Z P High School, Ralla buduguru (V), Ramakuppam (M), Chittoor, Chittoor District. (Residing at D.No.21-3-12, Satyanarayana puram, Jeevakona, Tirupati, Tirupati District)

Please take notice that the above Dispute is posted to 20-09-2025 for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.

Hearing Date: 20-09-2025

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell No. 9440095932

అర్హులందరికీ పింఛన్లు: టిడిపి

ప్రజాశక్తి- రామచంద్రాపురం: మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏఎడబ్ల్యులో ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, టిడిపి నాయకులు సి వెంకట ప్రసాద్, రావిళ్ల గిరి, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : స్థానిక 16వ వార్డులో పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య శివకుమార్, సుమన్, పావని, ముని గిరీష్, రవీందర్ రెడ్డి , ప్రణీత్ యాదవ్, జహంగీర్ , రహీం, ఇజ్రాయిల్ , సురేంద్ర అమరయ్య నాయుడు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం డయాలసిస్ పేషెంట్ పనబాక చెంచయ్యకు మంజూరైన పది వేల రూపాయల నూతన పింఛన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు యరమాపు హేమకుమార్ రెడ్డి, అల్లం కృష్ణయ్య, కటికాల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

కోట : కొత్తపట్నం పంచాయతీలో టిఎన్‌టియుసి గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు వాటంబేటీ చెంగల్ రావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, బూత్ కన్వీనర్, కో కన్వీనర్ కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

గూడూరులో

పుత్తూరు టౌన్ : పుత్తూరు రూరల్ మండలం తొరూరు గ్రామపంచాయతీ పైడిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు క్లస్టర్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరవ బాలాజీ, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,M.Ravi S/o.M.Venkat Reddy, R/o.Chinnareddy Pally, No.14, Kandriga Post,Yadamari Mandal, Chittoor District,A.P-517422,do hereby solemnly declare that I have changed my name from **M.RAVI** to **M.RAVINDRA REDDY** with effect from 01-09-2025. Henceforth, I shall be known as **M.RAVINDRA REDDY** for all official, legal and future purposes.
Old Name:
M.RAVI
New Name:
M.RAVINDRA REDDY
Date:01-09-2025, Place:Chittoor

శ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నాయుడుపేట లో
O. S. No.10/2023.

UNION BANK OF INDIA
(erstwhile Corporation Bank),
NAIDUPET BRANCH,
REPR., BY ITS MANAGER. ...PLAINTIFF.
Vs.
Mallam Ramesh. ...DEFENDANT.

To.
Mallam Ramesh,
S/o. Venkataswamy,
Palempadu Village,
D.V.Satram Mandal,
Tirupati District.

నోటీసు

ఇందు మూలముగా పై తెలిపిన వాదులకు తెలియచేయుట ఏమనగా పై దావాలోని వాది బ్యాంకు లోన్ రికవరీ కొరకు దావా వేసియున్నారు. పై దావా మీ నోటీసుకు గాను తే 04-09-2025 ది కు వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు మీరు ఉ.10.30 ని. పై కోర్టులో హాజరు అయి మీ సంజాయిషీ తెలుపుకోనేది లేని యడల నీ పరోక్షముగా తీర్మనించబడును.

ఇట్లు
యం. సోమశేఖర్, బి.ఎస్సీ, బి.ఎల్
అడ్వకేట్, నాయుడుపేట.

In The Court of The Principal Junior Civil Judge : Gudur
E.P.No. 131 / 2013
N.O.S.No. 694 / 2009

Duvvuru Bhargavamma - Decree Holder
Vs
Nadavala Chengaiah - Judgment Debtor

Notice to J.Dr

Nadavala Chengaiah, S/o **Ramaiah,** residing at Chenoor Village, Gudur Mandal, Nellore District.

పై నెంబరున డిక్రీ హోల్డర్ జప్తుకాబడిన జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని వేలంకు కోరినందున, సదరు ఇ.పి.లో మీకు సేల్ నోటీసు (ఆర్డర్ 21, రూల్ 66 నోటీసు) నిమిత్తం **తే17-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.బాలేంద్రసింగ్, బి.ఎ., బి.ఎల్.,
బి.బాలప్రదీప్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.ఎం.,
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The Senior Civil Judge : Gudur
I.P.No. 28 / 2025

Gonupalli Chenchu Ravanaiah - Petitoner
Vs
1. Asi Murali
2. Nanimela Nagaraju
3. Manikala Sunanda
4. Peram Vara Lakshmi
5. Aruru China Subbaiah
6. Kaduru Lakshmi
7. Mungara Keerthi
8. Nimmala Pullaiah
9. Kankalapati Syamala
10. Koduru Sudhamma - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Gonupalli Chenchu Ravanaiah** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 28/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 8-9-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
బోమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
వై.సురేష్, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE VII th ADDL. DISTRICT JUDGE : GUDUR
E.P.No.79 / 2023
O.S.No.1 / 2020

Madiri Sreenivasulu - DHR
Vs
1) Donlparthy Bhagya Lakshmi
and others. - J.Drs

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడము ఏమనగా డి.హెచ్.ఆర్.కు రావలసిన బాకీ వసూలు నిమిత్తం జేడీఆర్స్ (గతించిన ఒకటవ జె.డి.ఆర్. భర్త రెండవ, మూడవ జె.డి.ఆర్స్ తండ్రి అయిన పడాల సుధాకర్ యొక్క ఎస్టేట్ అయిన) యొక్క క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాము. వేలములో పాల్గొనదలచిన వారు **తే19-09-2025** దిన పై కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** హాజరై వేలము షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District present tirupati District, Gudur Registration District, Gudur Sub-Registration, Gudur Mandal, Chennuru Village, Chennuru Grama Panchayat Bit-II, Near Door No.27, Assessment Nos. 279 and 367, S.Nos. 1688/1A, 1892/A and 1892/B, Block No.4, Mittaveedi 153.84 sq. Meters of site and 102.70 Sq. Meters of Ground Floor and 102.70 Sq. Meters of First Floor, open site 51.14 Sq. Meters therein situated within the following **boundaries. East:** House of K.Prasad, **South:** Houses of Raghavaiah and Chalamaiah and Venkateswarlu, **West:** Road, **North:** House of Sankaraiah.

DHR Value Rs. 40,00,000-00
Ameen Value Rs. 60,00,000-00

బోమిడి సంజీవయ్య, బి.ఎ., బి.ఎల్.,
డిక్రీహోల్డరు తరపు న్యాయవాది, గూడూరు.
సెల్: **94403 77805**

శ్రీ-కాళ-హస్తి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతికి 37 కి.మీ.ల దూరంలో స్వర్ణముఖి నదీతీరంలో వెలసిన శ్రీ కాళహస్తీశ్వరాలయం.. భక్తుల పాలిట భూకైలాసంగా.. వాయులింగ స్థానంగా ప్రఖ్యాతి గాంచింది. పంచభూత లింగాల్లో పథ్వీలింగం, తేజోలింగం, ఆకాశలింగం, జలలింగం తమిళనాడులో ఉంటే.. ఒక్క వాయులింగం మాత్రం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో కొలువైంది. ఈ క్షేత్రం రాహు, కేతు సర్పదోష నివారణ క్షేత్రంగా విరాజిల్లుతోంది.

క్షేత్ర చరిత్ర:

పురాణ ఇతిహాసాల మేరకు.. ఇక్కడ కొలువైన శ్రీకాళహస్తీశ్వరుడు స్వయంభువు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇక్కడ అమ్మవారు జ్ఞానాంబిక పూజలందుకుంటోంది. బ్రహ్మదేవుని చేత పూజలందుకుంటున్న ఈ శైవక్షేత్రం ఏటికేడు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్రీ (సాలెపురుగు), కాళం(పాము), హస్తి(ఏనుగు)ల పేరిట ఏర్పడ్డ ఈ క్షేత్రం... ఆ మూడు మూగజీవుల దైవభక్తికి ప్రతీకగా నిలుస్తోంది. ఆ మూడు జీవులు ఇక్కడి శివయ్యను ఆరాధించి.. చివరకు ఆయనలోనే ఐక్యమయ్యాయి. భక్త కన్నప్ప వత్తాంతమూ ఈ క్షేత్రానికి సంబంధించిందే. కుజదోష నివారణ పూజలు.. నాగదోష నివారణ పూజలు.. నవగ్రహ దోష నివారణ పూజలు ఈ క్షేత్రంలో ప్రత్యేక ప్రభావం కనబరుస్తాయన్నది భక్తుల విశ్వాసం. గ్రహణ కాలాల్లోనూ తెరచివుంచే గుడిగా ఈ శ్రీకాళహస్తీశ్వర ఆలయం ప్రసిద్ధి చెందింది!

ఆలయ దర్శన వేళలు:

ఉదయం 4.30 గంటలకు మంగళ వాయిద్యాలతో స్వామిని మేల్కొలుపుతారు. అప్పటినుంచి రాత్రి 9.30 గంటలకు ఏకాంత సేవ ముగిసే వరకూ శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకోవచ్చు. ఎలాంటి విరామం లేకుండా సర్వదర్శనం ఉంటుంది! రూ. 50 ప్రత్యేక దర్శన టికెట్టుకూ ఇదే వర్తిస్తుంది! గ్రహణ కాలాల్లోనూ స్వామిని దర్శించుకునేందుకు వీలుగా ఈ దేవాలయం తెరిచే ఉంటుంది!

వసతి, రవాణా సౌకర్యం:

విజయవాడ - రేణిగుంట మార్గంలో శ్రీకాళహస్తి క్షేత్రం వుంది. రైలు.. రోడ్డు మార్గాల్లో చేరుకోవచ్చు. ప్రతి 15 నిమిషాలకో సర్వీసు చొప్పున బస్సులు ఉన్నాయి. అలాగే వివిధ ప్రాంతాల నుంచి కూడా శ్రీకాళహస్తికి నేరుగా బస్సు సౌకర్యముంది. సమీపంలోని రేణిగుంటలో తిరుపతి విమానాశ్రయముంది. ఇక ఇక్కడకు శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ఆలయం తరపున పలు అతిథి గహాలు అందుబాటులో ఉన్నాయి. పట్టణంలోనూ పలు ప్రభుత్వ/ప్రైవేటు గెస్ట్ హౌస్లు.. అద్దెగదులు లభిస్తాయి. ఆ వివరాలతోపాటు.. ఆలయంలో జరిగే వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొనేందుకు... ముందస్తు బుకింగ్ కోసం... 08578- 222240 నెంబరు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

ఆర్జిత సేవలు, వాటి ధరలు

సుప్రభాత సేవ రూ.50, గోమాత పూజ రూ.50, అర్చన రూ.25, సహస్రనామార్చన రూ.200, త్రిశతి అర్చన రూ. 125, శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరస్వా మికి రోజువారి ఆర్జిత అభిషేక సేవల్లో భాగంగా రోజూ ఉదయం 6, 7, 9.30 గంటలకు రుద్రాభిషేకం టిక్కెట్టు ఖరీదు రూ.1000 (గోక్షీరం, పచ్చకర్పూరం, పంచామత అభిషేకం). సాయంత్రం వేళ 4.30 గంటలకు మహ న్యాస రుద్రాభిషేకం టిక్కెట్టు రుసుం రూ.1500. నిత్య దిట్ట అభిషేకం రూ.100, శనేశ్వర అభిషేకం రూ.150, అఖండ దీపారాధన రూ.200, ప్రత్యేక ప్రవేశం రూ.50, వీఐపీ బ్రేక్ దర్శనం రూ.200, నిత్యోత్సవం రూ.58. నిత్య కల్యాణోత్సవం రూ.501, రుద్రహెూమం రూ.1116, చండీ హెూమం రూ.1116. అష్టోత్తర శత స్వర్ణ కమలార్చన (శుక్రవారం మాత్రమే) రూ.1000, ప్రత్యేక ఆశీర్వచనం రూ.500, సాధారణ సర్పదోష పూజ లురూ.300, ప్రత్యేక సర్పదోష నివారణ రూ.750, ఆశీర్వచన, సర్పదోష నివారణ రూ.1500 (అద్దాల మండపానికి పక్కన), ప్రత్యేక ఆశీర్వచన సర్పదోష నివారణ పూజలు రూ.2500 (చెంగల్వరాయస్వామి ఆలయానికి ఎదురుగా). ప్రత్యేక ఆశీర్వచన, ప్రత్యేక దర్శన రాహు, కేతు సర్పదోష 25,(2) 5. 20. నివారణ పూజలు రూ.5 వేలు (ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సమీపంలో), వాహనపూజలు (పెద్దవి) రూ.25, చిన్నవి రూ. 20.

మయూర్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ను ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ వరించింది. భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ను సోమవారం ప్రదానం చేసింది. గత 15 సంవత్సరాలుగా గుడ్లూరు మయూర్ చేస్తున్న సామాజిక, వైద్య సేవలకు గాను గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. మయూర్ మాట్లాడుతూ తన తండ్రి గుడ్లూరు మల్లికార్జున నాయుడు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ప్రజా సేవలో ముందుకెళ్లానని, ఫలితంగానే ఈ డాక్టరేట్ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.



శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల పనులు వేగవంతం

ప్రజాశక్తి -తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాల కోసం తిరుమల ముస్తాబు అవుతోంది. టీటీడీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. గతం కంటే పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తోంది. దీంతో భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోంది. బ్రహ్మోత్సవాల వేళ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. అదనపు సిబ్బందిని మోహరిస్తోంది. వాహన సేవల సమయంలో మాడ వీధుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేస్తోంది.ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 23వ తేదీన సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని 16వ తేదీన శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8-10 గంటల వరకు, సాయంత్రం 7-9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. 24న ధ్వజారోహణం, రాత్రి పెద్ద శేషవాహనసేవ, 25న చిన్నశేషవాహనం, హంస వాహనం, 26న సింహవాహనం, ముత్యపు పందిరి వాహన సేవలు ఉంటాయి. 27న కల్పవృక్షం, రాత్రి సర్వభూపాల వాహనం, 28న మోహినీ అవతారం, గరుడవాహన సేవలు ఉంటాయి. 29న హనుమంత, గజవాహన సేవలు, 20న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనసేవలు ఉంటాయి. అక్టోబర్ 1న రథోత్సవం, అశ్వ వాహన సేవలు ఉంటాయి. 2వ తేదీ చక్రస్నానం, రాత్రి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖకులకు మినహా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. వద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు సైతం రద్దు కానున్నాయి. 27 రాత్రి 9 గంటల నుంచి 29 ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలకు అనుమతి ఉండదు. బ్రహ్మోత్సవాలు జరిగే సమయాల్లో భక్తులకు దర్శన క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్న ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.

గుడిమల్లం ఆలయానికి రండి..
సీఎంకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఏర్పేడు: గుడిమల్లం ఆలయానికి రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబును గుడిమల్లం ఆలయ మాజీ ఛైర్మన్ బత్తల గిరినాయుడు ఆహ్వానించారు. కుప్పం పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన ముఖ్యమంత్రి తిరుపతి ఎయిర్ పోర్ట్‌కు వచ్చారు. ఆ సమయంలో గుడిమల్లం ఆలయ మాజీ ఛైర్మన్ బత్తల గిరినాయుడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచన మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆలయ చరిత్ర పుస్తకం అందించి గుడిమల్లం ఆలయ దర్శనానికి రావాలని ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి అతి త్వరలో గుడిమల్లం ఆలయానికి వస్తానని, ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు పంపించాలని సూచించారు.

మా పిల్లల్ని చదువుకు దూరం చేయొద్దు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో మా పిల్లల్ని ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న బడికి మార్చడం వల్ల చదువుకు దూరం అవుతున్నారని శ్రీకాళహస్తి మండలం రాజుగుంట గ్రామస్తులు రమేష్ నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. రాజుగుంట దళితవాడకు చెందిన విద్యార్థులను మన్నవరం మోడల్ స్కూలుకు మార్చారని వాపోయారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి. హేమలత మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎక్కడైతే దళితులు ఉన్నారో ఆ పిల్లలను దాదాపు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్న బడికి మార్చడం వల్ల చదువుకు దూరం అయ్యారన్నారు. మన్నవరం వెళ్లేదారిలో స్మశానం, చెరువులు, అటవీ ప్రాంతం ఉందన్నారురర. అనేకమార్లు స్కూలు వద్ద, కలెక్టరేట్ వద్ద రెండు మూడుసార్లు ధర్నాలు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. రాజుగుంట గ్రామ దళితులకు న్యాయం చేయాలన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రాజుగుంట గ్రామస్తులు

టీటీడీకి టాటా ఏస్ వాహనం విరాళం

ప్రజాశక్తి - తిరుమల: తిరుపతికి చెందిన టాటా మోటార్స్ వరలక్ష్మి ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీకి రూ.5.06 లక్షలు విలువైన టాటా ఏస్ ప్రో వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదురుగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామ కష్ణ కు తాళాలను అందజేశారు.

ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవా రం బిఎన్ కండ్రిగ మండల కేంద్రం లోని పిహెచ్‌సిలో, వరదయ్యపాళెం మండల కేంద్రం లోని పిహెచ్‌సిలో ఉచిత మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు డాక్టర్ మురళీ ధర్, డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. ముందు కేన్సర్ లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి ప్రత్యూష, డాక్టర్ ఎం లలిత్ పర్యవేక్షించారు.

గిరిజనులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలం పాలమంగళం యానాదికాలనీలో నివాసం ఉంటున్న గిరిజనులు సంతోష్‌కుమార్, సుబ్రమణ్యం, కుమారిలపై అదే గ్రామానికి చెందిన పెత్తందారులు కరుణాకర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, ధనుష్, మోహన్‌రెడ్డిలు దాడిచేశారని, వారిని అరెస్టు చేయాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు, నారాయణవరం మండల నాయకులు మునిశంకర్ డిమాండ్ చేశారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు తక్షణమే నమోదు చేయాలని డిమాండ్‌చేశారు. యానాదికాలనీకి చెందిన గిరిజనుడు సంతోష్‌కుమార్‌పై దొంగతనం మోపి, నిష్కారణంగా దౌర్జన్యం చేశారని, కులం పేరుతో దూషిస్తూ పరిహారంగా 50వేల రూపాయలు కట్టాలని హుకుం జారీ చేశారన్నారు. బాధితులకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఈ మేరకు నారాయణవనం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 26 వినతులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 25 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్‌సిమునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, నరేంద్ర లు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీటితో పాటూ మరి కొన్ని ఫిర్యాదులు అందాయి. అన్ని ఫిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిఈలు పాల్గొన్నారు.

మదనంబేడు పెత్తందారులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-సత్యవేడు : దళితులను కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన మదనంబేడు పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దేశాండి అరుణాచలం, సిపిఎం నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు దళితవాడ నుంచి వినాయక విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళుతున్న సమయంలో పెత్తందారులు ప్రకాష్, కిషోర్, భవశంకర్, వినోద్ దళితులు పూజించే వినాయకుని తమ గ్రామ వీధుల్లో ఎలా తీసుకొస్తారని కులం పేరుతో దూషించి విగ్రహాన్ని అడ్డుకుని దళితులపై దాడికి పాల్పడ్డారు. దళితులు సత్యవేడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. మదనంబేడు దళితులపై దాడికి పాల్పడిన పెత్తందారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. యువజన నాయకులు మురళి, మునస్వామి, యేసయ్య, విజయ భాస్కర్ మద్దతు ప్రకటించారు.

వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: పింఛన్ల రద్దుపై వైసిపి తప్పుడు ప్రచారం మానుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక 16, 17వ డివిజన్‌లలో సోమవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన, టిడిపి, బిజెపి నేతలు, మున్సిపల్, సచివాలయం అధికారులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమిషనర్ అమరయ్య, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: చంద్రబాబు అంటేనే ప్రజల భరోసా అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని కాపుగున్నేరి గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లు తొలగించారంటూ వైసీపీ నాయకులు నానా యాగీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ వస్తుందని హామీ ఇచ్చారు. పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలం , నెల్లిపట్ల గ్రామంలో ఏపీ షాప్ నెంబర్ 30 లోగల ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమం డీలర్ కృష్ణవేణిరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయ సిబ్బంది పంచాయతీ అధ్యక్షులు రమేష్ రెడ్డి . ఈ సందర్భంగా డి జగదీష్ మాట్లాడుతూ పాత రేషన్ కార్డు స్థానంలో కొత్తగా అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పకనే చేసి చూపించారని, రానున్న కాలంలో ఇక ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు కార్డుదారులు రేషన్ షాప్ డీలర్ కృష్ణవేణి రమేష్, విలవనాథ్ జి గంగప్ప, గోపి నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సహ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని శ్రీకాళహస్తి రూరల్ మండలం వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల వ్యవసాయ కేంద్రంలో వీఏఏలు, పలువురు రైతులకు సహ చట్టంపై అవగాహన కల్పించారు. సహ చట్టం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అవినీతిపై సహ చట్టం ఓ వజ్రాయుధమని వివరించారు.

కేంద్ర శాసనశాఖ అదనపు కార్యదర్శిగా తిరుపతి వాస్తవ్యుడు

ప్రజాశక్తి - క్యాంపస్ : కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్, తిరుపతికి చెందిన డాక్టరు కొండారి విజయ్ కుమార్ ను కేంద్ర శాసన శాఖ అదనపు కార్యదర్శిగా నియమించింది. ఈ మేరకు అపాయింట్మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. విజయ్ కుమార్ 2001వ సంవత్సరంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇండియన్ లీగల్ సర్వీసులో సహాయ శాసన సలహాదారుగా ఎంపికై వివిధ హోదాలలో పనిచేసి, ప్రస్తుతం పదోన్నతిపై అదనపు కార్యదర్శిగా నియమితులయ్యారు. విజయ్ కుమార్, గ్రామ న్యాయాలయముల చట్టము, 2008, జాతీయ ఆహార భద్రతా చట్టము, 2013, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 2014, వేతన స్మృతి, 2020, పారిశ్రామిక సంబంధాలు స్మృతి, 2020, తదితర చట్టాలు, 2014 నుండి 2018 మధ్య వివిధ రద్దు, సవరణ చట్టాల రూపకల్పనలో ముఖ్యపాత్ర పోషించారు. విజయ్ కుమార్ శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి మాస్టర్ ఆఫ్ లా, ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ డి పట్టా పొందారు. ఈ సందర్భంగా పలువురు ఎస్వీయు ఆచార్యులు, పరిశోధకులు, న్యాయ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నాచు మొక్కలు పెంపకం పరిశీలన

ప్రజాశక్తి -వాకాడు:

మండల పరిధిలోని కొండూరు పాలెం, అంజలాపురం గ్రామానికి సమీపంలో బంగాళాఖాత సముద్రంలో నాచు మొక్కలు పెంపకంపై గత నెలలో పై గ్రామాలకు చెందిన పొదుపు సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం ఢిల్లీకి చెందిన జిసిఎఫ్ టీం సభ్యులు ఆ మహిళలతో సమావేశమై నాచు మొక్కలు పెంపకంపై అవగాహన, సూచన, సలహాలు ఇచ్చారు. సముద్రంలో ఈ మొక్కలు పెంచే ప్రదేశాలను ఎఫ్ డి ఓ రెడ్డి నాయక్, ఆ బృందం సభ్యులు పరిశీలించారు. వారితో పాటూ మెరైన్, అటవీ, మత్స్యశాఖ అధికార, సిబ్బంది తోపాటు, స్థానిక మత్స్యకారులు ఉన్నారు.

బ్రాందీ షాపులతో ట్రాఫిక్ బంద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పలు బ్రాందీ షాపుల కారణంగా సోమవారం ట్రాఫిక్ జామ్ అయింది. బేరివారి మండపం వైపు వెళ్లే దారిని వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూసి వేశారు. దీంతో వాహనాలను ఆర్టీసీ బస్టాండు వైపు నుండి నాలుగు మాడ వీధుల్లోకి మళ్లించారు. అయితే బస్టాండు సమీపంలో నాలుగు మద్యం షాపులు ఉండడం, అక్కడ వాహనాలు రోడ్లపైనే పార్కు చేయడం వల్ల రాకపోకలు స్తంభించిపోయాయి. ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఏరియా ఆసుపత్రికి అంబులెన్సులు వెళ్లాలన్నా గగనమై పోయింది. ఆర్టీసీ బస్టాండు సమీపంలో మద్యం షాపులు నిర్వహించొద్దని ఎన్నోసార్లు స్థానికులు అధికారులకు మొరపెట్టుకున్నా వినక పోవడంతో ఈ పరిస్థితి దాపురించింది.

నిరసన తెలుపుతున్న బీడీ కాలనీ వాసులు

ఆ క్వారీకి అనుమతులివ్వొద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): మండలంలోని బీడీ కాలనీ వద్ద మూసివేసిన క్వారీకి మళ్లీ అనుమతులివ్వొద్దని బీడీ కాలనీవాసులు సోమవారం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. వారు మట్లాడుతూ. బీడీ కాలనీకి చెందిన తామంతా 40 ఏళ్లుగా స్థిర నివాసాలు ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్నా మన్నారు. తొట్టంబేడు సర్వే నెం. 157లోని భూమిలో అప్పట్లో రాజకీయ పలుకుబడితో నిర్వాహకులు క్వారీ తవ్వకాలకు అనుమతి పొంది, క్వారీని నిర్వహించినట్లు తెలిపారు. అయితే తమ అభ్యంతరం మేరకు పదేళ్ల క్రితం క్వారీని నిలిపి వేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో అనేక మంది నివాస గృహాలు ఏర్పరచుకోవడంతో పాటు సమీపంలోనే దేవాలయాలు, పాఠశాల, శీతల గిడ్డంగి, నీటిశుద్ధి కేంద్రాలతో అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. ఈక్రమంలో తాజాగా ఓ క్వారీ యాజమాని మళ్లీ ఈ ప్రాంతంలో క్వారీని నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. క్వారీకి అనుమతులు జారీ చేస్తే నీటి, వాయు కాలుష్యం తో పాటు, బ్లాస్టింగ్ వల్ల నివాస గృహాల గోడలు బీటలు వారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీకి అనుమతులు రాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లా టాప్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తెలిపారు. ఉదయం ప్రారంభమైన పింఛన్లు సాయంత్రం ముగింపు సమయానికి 94.02 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు. ఉదయం ప్రారంభంలో రాష్ట్రవ్యాప్తంగా సర్వర్ల సమస్యలు తలెత్తిందని, సమస్య పరిష్కారం కావడంతో వేగంగా పింఛన్ల పంపిణీ చేశామన్నారు.

భవనాన్ని కూల్చాలనుకోవడం దారుణం

బాధితుల ఆవేదన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరంలోని హై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తమకు ఎటువంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా తమ షోరూమ్ భవనాన్ని కూల్చాలనుకోవడం దారుణమని స్థానిక కట్టమంచిలోని సూర్యప్రతాప్ కళ్యాణ మండపం ఎదురుగా నిర్వహిస్తున్న ఎస్ అండ్ ఎస్ సుజుకి షోరూమ్ నిర్వాహకులు వాపోయారు. ఈ మేరకు సంబంధిత షోరూం నిర్వాహకులు, అందులో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది సోమవారం ఉదయం మున్సిపల్ అధికారుల ఏకపక్ష తీరును తీరును నిరసిస్తూ షోరూమ్ ఎదుటే ధర్నా నిర్వహించారు. ఈ క్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కార్యక్రమంలో ఎస్ అండ్ ఎస్ సుజుకి షోరూమ్ ఉద్యోగులు, సిబ్బంది మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... ఎస్ అండ్ ఎస్ సుజికి షోరూమ్ లో 50 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎటువంటి ముందస్తు నోటీసు జారీ చేయకుండానే హై రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తమ షోరూమ్ భవనాన్ని కూల్చేందుకు మున్సిపల్ అధికారులు ఉపక్రమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు సమాచారం, సమయం ఇచ్చి ఉంటే తాము ప్రత్యామ్నాయ భవనంలో షోరూమ్ ను మరో ప్రాంతానికి మార్పు చేసుకుని ఉండే వాళ్ళమన్నారు. ఉన్న పలంగా భవనాన్ని కూల్చితే తాము ఉపాధి కోల్పోతామని, తమపై ఆధారపడిన కుటుంబాలు సైతం రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ షోరూమ్ కు పరిసర ప్రాంతాల్లోని అనేక భవనాల తొలగింపు ప్రక్రియను పక్కనపెట్టి, తమనే టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. తమకు సమయం ఇస్తే త్వరలో ఖాళీ చేసి వేరే భవనంలో షోరూమ్ ను ఏర్పాటు చేసుకుంటామని వారు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా షోరూం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘర్షణ..వ్యక్తిపై దాడి..

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు) : మండలంలోని పూడి పంచాయతీలో సోమవారం సాయంత్రం ఇరువురు మధ్య జరిగిన ఘర్షణలో సురేష్(21) తలకు బలమైన గాయాలయ్యాయి. బాధితులు కథనం మేరకు.. మేరకు అదే గ్రామానికి చెందిన ముని శేఖర్ అనే వ్యక్తి మద్యం మత్తులో సురేష్ మీద గొడవకు దిగి గాయపరిచాడని తెలిపారు. గాయపడిన వ్యక్తిని వెంటనే వారి బంధువులు శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఈ విషయం మీద పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదు.

గుర్తు తెలియని యువకుడు మృతి

ప్రజాశక్తి - సత్యవేడు: మండలం దాసుకుప్పం గ్రామీణ బ్యాంకు సమీపంలో గుర్తుతెలియని యువకుడు మృతి చెందారు. గత కొంతకాలంగా దాసుకుప్పం పరిసర ప్రాంతాల్లో ఆహారం కోసం ఇండ్ల వద్ద బిక్షం చేసుకుంటూ సంచరిస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం దాసుకుప్పం గ్రామీణ బ్యాంకు వద్ద నీళ్లు అడిగి తాగారు.అయితే నీటిని తాగుతూ కింద పడిపోయాడు. ఈ క్రమంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు.దీనిపై స్థానికులు సత్యవేడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామస్వామి స్పందించి సంఘటన స్థలం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతి చెందిన యువకుడు 35 సంవత్సరాల ఉంటుందని ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. మృతి చెందిన యువకుడు చిరునామా ఎవరికైనా తెలిస్తే సీఐ మొబైల్ నెంబర్ 9440796766,ఎస్సై మొబైల్ నెంబర్ 9440796767కు సమాచారం అందించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ద్విచక్ర వాహనాన్ని ఈచర్ ఢీకొని భార్యాభర్తలకు గాయాలైన సంఘటన సోమవారం మండలంలోని కేజీ సత్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు కథనం మేరకు.. తవణంపల్లి మండలం సారకల్లు గ్రామానికి చెందిన మునస్వామి రెడ్డి కుమారుడు రఘునాథరెడ్డి అతని భార్య పవన్ కుమారి ఇరువురు స్వగ్రామం నుండి బయలుదేరి కల్లూరు పల్లికి వెళుతూ కేజీ సత్రం వద్ద మలుపు తిప్పుతుండగా వెనక వస్తున్న ఈచర్ వాహనాన్ని గమనించక మలుపు వద్ద ఈచర్ వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో రఘునాథరెడ్డి, ఆయన భార్య పవన్ కుమారికి గాయాలయ్యాయి. వారిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చవితి ఉత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి - క్యాంపస్ :

తిరుపతి ఎంఆర్ పల్లిలోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ మన్నూరి సుగుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పండుగ వాతావరణంలో స్వచ్ఛందంగా అన్నదానం చేయడం మంచి ఆలోచన అని హేమంత్ రాయల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చిన్నబాబు, టిడిపి నాయకులు మునిశేఖర్ రాయల్, బిరుదుల హనుమంత్ రెడ్డి వినాయక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి : తహశీల్దారు

తహశీల్దారు మల్లి నరేష్

ప్రజాశక్తి- చిట్టమూరు: మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తహశీల్దారు మల్లి నరేష్ పేర్కొన్నారు. వాకాడు ఆర్ఎస్ డిటిగా విధుల్లో చేరిన ఎం నరేష్ డిప్యూటేషన్‌పై చిట్టమూరు డిప్యూటీ తహశీల్దారుగా నెల రోజులుగా విధులు నిర్వహిస్తున్నారు. కాయల సతీష్ ఉద్యోగ విరమణ అనంతరం నరేష్‌ను చిట్టమూరు తహశీల్దారుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన నరేష్‌ను రెవెన్యూ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లి నరేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖలను కలుపుకుని పోతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గ్రీవెన్స్ డేకు ఐదు అర్జీలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు నాలుగు అర్జీలు వచ్చాయని తహశీల్దారు శైలకుమారి తెలిపారు. పాస్ బుక్ మంజూరుకు ఒకటి, జనన ధ్రువీకరణ పత్రం కోసం 1, మరణ ధ్రువీకరణ పత్రం 1, వాల్టాచట్టం నిమిత్తం ఒక్క అర్జీ వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోవర్ధన్, ఏపీఎం మునిరజా, హౌసింగ్ ఎఈ మోహన్ పాల్గొన్నారు.

పీసీ రాయల్‌కు సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్‌ను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ పిసి రాయల్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. డాక్టర్ పిసి రాయల్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు తమ సంస్థ ద్వారా తరచూ పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, నిరుపేదలు అభాగ్యులు అనాథలు ఆదుకునేందుకు తమ వంతు కృషి నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం డాక్టర్ పిసి రాయులు లయన్స్ క్లబ్ నిర్వాహకులు మెమెంటో అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, భాస్కర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, టీవీఎస్ ఆర్ కేవి ప్రసాద్, నాగరాజు నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అతిథులు

'శ్రీరామ'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం వారి సౌజన్యంతో 'ఇంట్రడక్షన్ టు క్వాంటమ్ టెక్నాలజీస్ అండ్ అప్లికేషన్స్' అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించారని కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి తెలిపారు. ఈ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా ఐజర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్రసేన్ జెన్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం క్వాంటం టెక్నాలజీకి ఉన్న విశిష్టతను ఉపయోగించుకుని నూతన అప్లికేషన్‌ను తయారు చేయడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ప్రోగ్రామ్స్‌ను, నూతన టెక్నాలజీలను అధ్యాపకులు నేర్చుకుని విద్యార్థులకు బోధించడం ద్వారా నూతన పరిశోధనలకు ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఎ.మునిశంకర్ మాట్లాడుతూ క్వాంటం టెక్నాలజీపై చేపట్టిన ఫ్యాకల్టీ ప్రోగ్రాంకు వివిధ కళాశాల నుండి 50 మంది అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర పాల్గొన్నారు.

ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యంలో 'మన పాఠశాల - మన ఆత్మగౌరవం'

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ లో 'మన పాఠశాల – మన ఆత్మ గౌరవం' కార్యక్రమాన్ని ఏబిఆర్ఎస్ఎం, ఏపియుఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణం, క్రమశిక్షణ, సమయపాలన సామాజిక స్పృహ వంటి లక్షణాలు పాఠశాల విద్య నుంచే ప్రారంభం అవుతాయని, చిన్న వయసు నుండే విద్యార్థిని విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయిని షకీనా మాట్లాడుతూ విద్యార్థినివిద్యార్థులు పాఠశాలలో సోదర భావంతో, సహకార గుణం, క్రమశిక్షణ కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్తులో ఒత్తిడి లేని మంచి జీవనం గడపవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్లో 700 మంది విద్యార్థిని విద్యార్థులు, 40 మంది అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, ఇంజనీరింగ్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలసుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు కందాడి షణ్ముగం, సురేష్, ప్రసాద్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

చీర్ల కిరణ్‌కి తెలుగు తేజం అవార్డు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవ సంస్థ, తొమ్మిది దేశాలలో విస్తరించి ఐఎస్ఓ గుర్తింపు పొందిన సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు చీర్ల కిరణ్‌కు తెలుగు తేజం అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయం చైర్మన్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, పింగళి వెంకయ్య మనవడు నరసింహ, గుర్రం జాషువా మనవరాలు రేవతి, కవి శ్రీనాధుడు మనవడు శ్రీనివాస శాస్త్రి, తెలుగు అధికార ప్రతినిధులు, కవులు, శ్రీశ్రీ కళావేదిక సభ్యులు శాంతబాయ్, వెంకట రావు పాల్గొని అవార్డు గ్రహీత చీర్ల కిరణ్ ను అభినందించారు.

చీర్ల కిరణ్‌ను సన్మానిస్తున్న శ్రీశ్రీ కళావేదిక సభ్యులు

నిబంధనలు పాటించని ఆక్వా సాగుపై చర్యలు తీసుకోవాలి

తహశీల్దారుకు రైతుల వేడుకోలు

ప్రజాశక్తి- వాకాడు: నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు తహశీల్దారును కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే సందర్భంగా రైతులు తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. తక్షణం స్పందించాలని వారు మొర పెట్టుకున్నారు. బాధితుల కథనం మేరకు..వాళ్లమేడు గ్రామానికి చెందిన తూపిలి ఆదిశేషారెడ్డి, పుచ్చలపల్లి గ్రామానికి చెందిన మనేయ్యలు ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ సాగు భూముల్లో ఆక్వా కల్చర్ చేస్తుండడం వల్ల భూగర్భ జలాలు కలుషితమై, ఆ ప్రాంత రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వంద అడుగులు ఉప్పు నీటిలో రొయ్యల సాగు వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వీరికి ఎటువంటి అనుమతులు లేవు. సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందకుండానే వారి ఇష్టారాజ్యంగా ఆక్వా కల్చర్ చేస్తుండడం వల్ల పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు.కాలవలు, గుంతలు ల లో నీరు కలుషిత మవుతున్నాయని తక్షణంకలెక్టర్ స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగు చేస్తున్న ఆ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తహశీల్దారును వివరణ కోరగా వాళ్లమేడు గ్రామస్తుల, రైతుల ఫిర్యాదును పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దారు సయ్యద్ ఇక్బాల్ తెలిపారు.

అవకతవకలు సరిదిద్దాలి

డిఎస్‌సి నియామక ప్రక్రియలో పారదర్శకత పాటించాలి: పిడిఎస్‌వో

ప్రజాశక్తి - క్యాంపస్ : మెగా డీఎస్సీ – 2025 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అనేక అవకతవకలను, గందరగోళాలను పరిష్కరించాలని పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సురేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ ప్రక్రియను సంపూర్ణ పారదర్శకతతో నిర్వహించాలని వారు కోరారు. డీఎస్సీ పరీక్షా ఫలితాల విడుదల సమయంలో మెరిట్ జాబితాను ప్రకటించకుండా, అభ్యర్థులకు వ్యక్తిగత కాల్ లెటర్స్ పంపుతామని ప్రకటించడంతో ఎదురైన వ్యతిరేకత, ఆందోళనల కారణంగా ఆగస్టు 22న మెరిట్ జాబితాను ప్రకటించారు. అయినప్పటికీ తదుపరి నియామక ప్రక్రియలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలు అభ్యర్థులలో తీవ్ర అసంతృప్తిని,ఆందోళనను కలిగిస్తున్నాయని వారు కోరారు. సెలక్షన్ జాబితాను ప్రకటించకుండా గోప్యంగా ఉంచడం, కేటగిరీల వారీగా కట్ ఆఫ్ మార్కులను విడుదల చేయకపోవడం, కొంత మందికి కాల్ లెటర్స్ పంపకపోవడం, కొందరు అభ్యర్థుల లాగిన్‌లో కాల్ లెటర్స్ కనిపించకపోవడం, కొందరి కాల్ లెటర్స్ చెల్లనివని చెప్పి వెరిఫికేషన్ కేంద్రాల నుండి వెనక్కి పంపడం చేస్తున్నారన్నారు. మెరిట్ జాబితాలో ఎక్కువ మార్కులు సాధించినవారి కంటే తక్కువ మార్కులు ఉన్నవారికి కాల్ లెటర్స్ జారీ కావడం, ఎస్‌జీటీ, ఎస్ఏ, టీజీటీ, పీజీటీ పరీక్షల్లో నాలుగింటిలోనూ ఎంపికైన అభ్యర్థులకు మొదట ఎంచుకున్న ఆప్షన్ ప్రకారం మాత్రమే పోస్టులు కేటాయించడం వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : క్రీడలతోనే మానసికోల్లాసం పొందవచ్చని పలువురు పేర్కొన్నారు. గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ పోటీలు అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రెండవ రోజు సోమవారం ప్రారంభ మయ్యాయి. రెండవ రోజు మొదటి మ్యాచ్ గూడూరు మండలం , డక్కిలి మండలం మ్యాచ్ ను మయూరి శ్యామ్ యాదవ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ప్రగతి సేవా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, కొండూరు రామరాజు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెంలో మద్యం షాపుల తనిఖీ

మద్యం షాపులను తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం: రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ మద్యం అమ్మ కాలపై ఉక్కు పాదం మోపుతున్న ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు సోమవారం వరదయ్యపాలెంలోని పలు మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిత్తూరు ఎన్ ఫోర్సుమెంట్ సీఐ సత్యనారాయణ నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్‌లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్సు మెంట్ అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని వారు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో చిత్తూరు ఎన్ ఫోర్సుమెంట్ హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య, కానిస్టేబుల్ రాజ్ దీప్, విజయ్, గీత పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా స్థానిక లక్ష్మీపురం సర్కిల్లోని హోటల్ చక్రి రెసిడెన్సీలో ప్రమాణ స్వీకారోత్సవం ప్రిసైడింగ్ ఆఫీసర్ లయన్ మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పి.సి రాయలు , ఇన్స్టాలేషన్ ఆఫీసర్ లయన్ డాక్టర్ ప్రసాద్ వ్యవహరించారు. లయన్ డాక్టర్ కల్లూరి రాజారెడ్డి ఇండక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులుగా బండి మధుసూదన్ రెడ్డి , కార్యదర్శిగా చెన్నుపాటి చక్రపాణి , కోశాధికారిగా వి పురుషోత్తమ నాయుడు. లియో క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి నూతన కమిటీ అధ్యక్షులుగా భయ్యా బ్రహ్మయ్య , కార్యదర్శిగా ఎస్ నాగ నితిన్ కుమార్ , కోశాధికారిగా టీ పునీత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దళిత మహాసభతోనే చైతన్యం : ఆర్‌పిఐ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఏపీ దళిత మహాసభ తోనే దళిత చైతన్యం కలిగిందని ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆవిర్భవించి 40 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్థానిక చల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్‌లో సోమవారం చంగల్ రాయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1985 సంవత్సరం జూలై 17వ తేదీన కారంచేడులో కుల పెత్తందారులు, దళితులు ఆరుగురిని అతి కిరాతకంగా చంపినందుకు నిరసనగా, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న దళిత మేధావులు ,ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, న్యాయవాదులు సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో చీరాలకు పిలుపు ఇచ్చారని తెలిపారు. ఆనాడు లక్షలాదిమంది తరలి వచ్చారన్నారు. ఆ సభలో ప్రముఖ న్యాయవాది రచయిత బొజ్జా తారకం అధ్యక్షులుగా, ప్రముఖ రచయిత కత్తి పద్మారావుని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభను సెప్టెంబర్ ఒకటవ తేదీ ప్రకటించి జాతీయస్థాయిలో దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకం చేయడంలో ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఈ వేళ దళితులు అంబేద్కర్ సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా తీసుకొని గ్రామ గ్రామాన ప్రజల్ని చైతన్యవంతులు చేయడంతో, రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా శాఖోప శాఖలుగా ప్రజలు సంఘాలు స్థాపించుకుని, అనేక పోరాటాల్లో ముందుకు వచ్చారని ఆనాడు దళిత ఉద్యమం స్ఫూర్తి కారణంగానే అని అంజయ్య గుర్తు చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ జడ్జి పి గుర్రప్ప, ఎం నాగరాజు , డాక్టర్ మునిరత్నం, కె మునికృష్ణ, ప్రభాకర్, డాక్టర్ ప్రసాదరావు, రాజేంద్రప్రసాద్, గొడుగు సింత గోవిందయ్య పాల్గొన్నారు.

కాణిపాకం వినాయకుడికి శ్రీకాళహస్తి నుంచి పట్టువస్త్రాలు

ప్రజాశక్తి- ఐరాల: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సమర్పించారు. వారితోపాటు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. వీరికి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం డీఈవో ఎన్ఆర్. కృష్ణారెడ్డి, ఏఈవోలు రవీంద్రబాబు, ధనంజయ, ధనపాల్, సూపరింటెండెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, మురళీమోహన్, ఈవో

సాయుధ దళాలకు ఘనవీడ్కోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: శాంతి, ఐక్యత, సోదరభావం అనే సందేశాన్ని ముందుకు తీసుకెళ్తూ చిత్తూరు జిల్లా నుండి కర్ణాటకకు తమ ప్రయాణాన్ని కొనసాగించుచున్నామని రాహుల్ పాటిల్ తెలిపారు. సోమవారం చిత్తూరు బ్యాన్స్ హోటల్ నుండి కర్ణాటకకు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని సాయుధ దళాల కన్వీనర్ రాహుల్ పాటిల్ తెలిపారు. సోమవారం స్థానిక ట్రై-నేషన్ ట్రై-సర్వీసెస్ లార్డ్ బుద్ధ మోటార్ సైకిల్ యాత్రను చిత్తూరులోని కాణిపాకం బైపాస్ రోడ్ సర్కిల్ ఎంట్రీ పాయింట్ బ్యాన్స్ హోటల్ వద్ద ఈయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల కన్వీనర్ రాహుల్ పాటిల్ మాట్లాడుతూ ఏడు భారత రాష్ట్రాలను దాటి వెళుతున్న అద్భుతమైన అంతర్జాతీయ యాత్రకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇది దేశాల మధ్య స్నేహానికి వారధి, మన బౌద్ధ వారసత్వాన్ని గుర్తుచేసుకునే ప్రయాణమని, శాంతి స్ఫూర్తిని శక్తితో మోసుకెళ్ళే సాయుధ దళాలకు నివాళి అని తెలిపారు. వీడ్కోలు పలికిన వారిలో అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి గౌరి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి రాఘవులు పాల్గొన్నారు.

సాయుధ దళాలకు ఘనంగా వీడ్కోలు పలుకుతున్న జిల్లా అధికారులు





శ్రీకాళహస్తి ప్రగతికి ప్రత్యేక ప్రణాళిక

విజన్-2029తో ముందుకు
పన్ను వసూళ్లకు జోన్ విధానం
విద్యుత్ ఆదాకు సోలార్ వ్యవస్థ
ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. విజన్-2029తో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మార్కు పాలనపై ప్రజాశక్తి 45వ వార్షికోత్సవంలో కొన్ని విశేషాలు...

విజన్-2029తో ముందుకు..

వచ్చే సాధారణ ఎన్నికల నాటికి శ్రీకాళహస్తి రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే బొజ్జల విజన్- 2029తో ముందుకెళ్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చెందని గ్రామాల జాబితా తయారు చేసి వాటిని ఏబీసీ విభాగాలుగా వర్గీకరించారు. ప్రాధాన్యతల వారీగా ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పుణ్యక్షేత్రంగా, పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీకాళహస్తిని మరింతగా అభివృద్ధి చేసేందుకు తుడా, కేంద్ర సాయాన్ని కోరనున్నారు. ఇటీవలే తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డితో కలిసి పట్టణంలో పర్యటించారు. ఏరియా ఆసుపత్రి దారిని తుడా నిధులు రూ.15 కోట్లు వెచ్చించి విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మున్సిపాలిటీలో స్లాబ్ ల వారీగా పన్నులు వసూలు చేసేందుకు రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. రెడ్ జోన్ పరిధిలో ఉన్న పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా వ్యవహరించనున్నారు. గ్రీన్ జోన్ పరిధిలో ఉన్న వారిని ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించనున్నారు. పునఃప్రతిపాదనలతో శివం టూ శివం రోడ్డును రూ.37 కోట్లతో పూర్తి చేసి ఎస్టీపీ ప్లాంట్‌కు మురుగు నీటి అనుసంధానం చేయనున్నారు. కొండమిట్టలో ప్రత్యేక రోడ్లు, ప్రతి ఇంటికీ తాగునీరు అందివ్వనున్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి విద్యుత్ భారం లేకుండా వీధి దీపాలకు సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపాలిటీలో ఉన్న స్క్రాబ్ వాహనాలు విక్రయించి కొత్తవి కొనుగోలు చేయనున్నారు. కేంద్ర నిధులు రూ.23కోట్లతో దక్షిణ కైలాస నగర్, శ్రీరామ్ నగర్ కాలనీలో మౌళిక వసతులు అభివృద్ధి చేయనున్నారు. స్వర్ణముఖి నది సుందరీకరణ పనులు పూర్తి చేసి పర్యాటకం అభివృద్ధికి తోడ్పాటును అందించనున్నారు. అదేవిధంగా కన్నప్ప కొండ నుంచి దుర్గమ్మ తిప్పవరకూ రోప్ వే ఏర్పాటు చేయనున్నారు. మాస్టర్ ప్లాన్ అడ్డంకులను పూర్తిస్థాయిలో పరిష్కరించి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రాణాళికలు సిద్ధం చేశారు.

స్కిట్ కు మళ్ళీ ప్రాణం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా మరుగున పడ్డ స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలకు తిరిగి ప్రాణం పోశారు. జేఎన్టీయూ అనుబంధంగా ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ చూపారు. ప్రస్తుతం మూడు కోట్లతో మరమ్మతు పనులు నిర్వహిస్తున్నారు.

ఆక్రమణలపై ఉక్కు పాదం

తాను ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపడితే రాజీవ్ నగర్ అక్రమాలు లెక్క తేలుస్తానని చెప్పినట్టే మొదటి రోజు నుంచే రాజీవ్ నగర్ అక్రమాలపై ఉక్కు పాదం మోపారు. ప్రత్యేక బృందాలను విచారణకు పంపి నిజమైన లబ్ధిదారులు, నకిలీలను గుర్తించారు. మొదటి దశలో రోడ్డు ఆక్రమణలను తొలగించారు. రెండో దశలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను తొలగించారు. త్వరలోనే నకిలీ పట్టాలను రద్దుచేసి ఆ స్థలాలను అర్హులకు అందజేయనున్నారు. అర్హులైన పాత్రికేయులకు కూడా మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

అన్ని గ్రామాలకు తారు రోడ్లు

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తారు రోడ్లు ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే మూడు కోట్ల వ్యయంతో రేణిగుంట, తొట్టమేడు మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. మరిన్ని తారు రోడ్లను నిర్మించేందుకు సలహాలు చేస్తున్నారు. కేటి రోడ్డును ఆరు లేన్ల జాతీయ రహదారిగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలోనే మదనపల్లి-నాయుడుపేట జాతీయ రహదారి పనుల్లో అంతరాలను పరిష్కరించి పనులు పూర్తయ్యేలా సహకరించారు.

యువత ఉపాధికి పెద్ద పీట

ఎమ్మెల్యే శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని యువతకుఉపాధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేపట్టినప్పుడు, యువగళం లోకేష్ పాదయాత్రలో యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అందుకు తగ్గట్లుగానే నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పరిశ్రమల్లో స్థానిక యువతకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలని అసెంబ్లీలో సైతం మాట్లాడానని చెప్పారు. అన్ని వేదికల పైన స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై గళం విప్పుతున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి ఇండస్ట్రియల్, ఎడ్యుకేషనల్ హబ్ గా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో శ్రీకాళహస్తికి మరిన్ని పరిశ్రమలు, విద్యాసంస్థలు రానున్నట్లు స్పష్టం చేశారు. పి-4 విధానంలో పేద కుటుంబాలను ఆదుకునేందుకు, సామాజికంగా ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు సిఎస్ఆర్ సహకారాన్ని తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు వేల మంది పారిశ్రామిక వేత్తలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంపిక చేయబడ్డ పేద కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి పథంలోకి నడిపించనున్నారని స్పష్టం చేశారు.

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, పర్యవేక్షణ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల



మంగళవారం అయితే.. ట్రాఫిక్‌కు మంగళమే

గంటల తరబడి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి- పూతలపట్టు: మండల ప్రజలు ప్రతి మంగళవారం ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నారు. పూతలపట్టు మండల కేంద్రంలో మంగళవారం వారపు సంత నిర్వహిస్తారు. ఈ క్రమంలో నిరంతరం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉన్న బజారు వీధిలోని రోడ్డుకు ఇరువైపులా భారీ ఎత్తున వ్యాపారస్తులు దుకాణాలను పెడుతున్నారు. దీనికి తోడు మండలంలోని నలుమూలల నుంచి వారపు సంతకు వచ్చే ప్రజలు ద్విచక్ర వాహనాలను సైతం రోడ్డుపైనే పెడుతున్నారు. దీంతో సాయంత్ర సమయంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. పాఠశాలల బస్సులు, ఇతర భారీ వాహనాలు ఈ రోడ్డు మార్గంలోనే వస్తుండడంతో గంటల తరబడి ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాలలో చిన్నచిన్న గొడవలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

పోలీసులు దృష్టి సారించాలి..

ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న పోలీసులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో భారీ వాహనాలను ఈ రోడ్డు మార్గంలో అనుమతించేవారు కాదు. ద్విచక్ర వాహనాలను సైతం వారపు సంతలోకి వెళ్లకుండా చర్యలు తీసుకునేవారు. కానీ గత కొంత కాలంగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైతులకు యూరియా పంపిణీ చేస్తాం: ఏడీ

ప్రజాశక్తి- పుంగనూరు: జిల్లాలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, యూరియాను రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేస్తారని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరమ లేదని పుంగనూరు వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అధిక దిగుబడి పొందడానికి వరి పంటకు సిఫార్సు చేసిన ఎరువుల మోతాదు నాటడానికి ముందు బాగా కుళ్ళిన పశువుల ఎరువు, పచ్చి రొట్ట ఎరువును వాడాలన్నారు. వరి పంటకు సిఫార్సు చేసిన యూరియా మోతాదు 30 కేజీ నాట్లు వేసిన 7-10 రోజులకు, 30కేజీలు నాట్లు వేసిన 25-30 రోజులకు, 30 కేజీలు నాట్లు వేసిన 45 రోజుల తర్వాత వాడాలని సూచించారు. యూరియాను అధికంగా వాడటం వల్ల పంట తెగుళ్ళు, వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. రైతులు రసాయన ఎరువులు, సస్యరక్షణ రసాయనాలను ఉపయోగించేటప్పుడు వ్యవసాయ అధికారులు, ఆర్ఎస్‌కె ఇన్‌ఛార్జ్‌ల సలహా తీసుకోవాలని తెలిపారు. అలాగే యూరియా అధిక వినియోగాన్ని తగ్గించాలని, నేల ఆరోగ్యాన్ని రక్షించాలని సూచించారు.

మాకు నీళ్లు ఇవ్వండి మహాప్రభో...

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : మున్సిపల్ పరిధి కాకవేడు ఆదిఆంధ్రవాడలో తాగునీటికి తిప్పలు పడుతున్నామని, స్కూల్ వీధికి చెందిన మహిళలు నిరసన వ్యక్తం చేశారు. వీధిలో కొళాయి ఉన్నా ప్రయోజనం లేదని అందులో గాలి తప్ప తాగునీరు రావడం ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మండపం సమీపంలో ఉన్న తాగునీరు ట్యాంక్ దగ్గర నుండి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హైవే రోడ్డు దాటుతున్నప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అంటూ బిక్కుబిక్కుమని వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ సిబ్బందిని అడిగితే నీరు ఎక్కడం లేదని అందుకే రావడం లేదని చల్లగా చెప్పి జారుకుంటున్నారని విమర్శించారు. తమకున్న నీటి సమస్యలను అధికారులు తీర్చాలని కోరుతున్నారు.

పెన్షన్ డబ్బులు స్వాహా చేసిన సెక్రటరీ

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మండలం బండ్లపల్లి పంచాయతీలో సెక్రటరీ శ్రీనివాసులు రూ.6.34 లక్షల నగదుతో పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ మాదంవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు సచివాలయ సెక్రటరీగా బండ్లపల్లి పంచాయతీ సచివాలయంలో పనిచేస్తున్నాడు. నాలుగు క్లస్టర్లకు సంబంధించి పింఛన్ నగదు రూ 6.34 లక్షలతో పారిపోయినట్లు తెలియడంతో అధికారులు వెంటనే స్పందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసులు తండ్రి ఫోను ద్వారా సమాచారం ఇచ్చి స్టేషన్‌కు పిలిపించారు. శ్రీనివాసులు కూడా పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

ఫారం ఫండ్ పనులు పరిశీలన

ప్రజాశక్తి- సోమల: ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన ఫారం ఫండ్ పనులను ఏపీవో షౌకత్ సోమవారం పరిశీలించి టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, కూలీలకు సూచనలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం ఫండ్ పనుల వల్ల వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు నిల్వ ఉండి సమీప ప్రాంతాల్లోని భూములలో భూగర్భ జలాలు పెంపొందేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కూలీల ద్వారా చేపట్టే పనులను పారదర్శకంగా సరైన లోతు కొలతలతో చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం చిత్తూరు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 297 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్‌తోపాటు ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మొత్తం 297 అర్జీలు రాగా శాఖల వారీగా రెవెన్యూ, సర్వే శాఖకు సంబంధించి 211, పోలీసు శాఖ 16, పంచాయతీరాజ్ 5, విద్యా శాఖ 3, ఐసిడిఎస్ 2, డ్వామా 3, పౌర సరఫరాల శాఖ 4, డిఆర్‌డిఏ 16, ఆర్ అండ్ బి 1, విద్యుత్ శాఖ 5, దేవదాయ శాఖ 1, కార్మిక శాఖ 1, పశు సంవర్ధక శాఖ 2, సర్వ శిక్ష అభియాన్ 5, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 5, గ్రామీణ నీటి సరఫరా శాఖ 2, ఇరిగేషన్ 5, సైనిక్ వెల్ఫేర్ 3, నేషనల్ హైవే 1, ఎంపీడీవో ఐరాల 3, ఎంపీడీవో గుడిపాల 1, ఎంపీడీవో బంగారుపాలెం 1, గృహ నిర్మాణ శాఖ 1 వినతులు అందాయి.

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

రూ1.44 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం సమీపంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద తారు రోడ్డు నిర్మాణానికి రూ1.44 కోట్లు మంజూరైనట్లు టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి తెలిపారు. సోమవారం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం నుంచి మిట్టపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. సుబ్రహ్మణ్యస్వామి వార్షికోత్సవాల సందర్భంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దీంతో సమస్యను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆలయానికి వచ్చే వారు రామకుప్పం మీదుగా స్వామివారిని దర్శించుకుని రోడ్డు నిర్మాణం పూర్తయితే వెనుక భాగమున మిట్టపల్లి మీదుగా తిరిగి వెళ్లేందుకు అనుకూలం. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను కూటమి ప్రభుత్వంతో పరిష్కారమైందని భక్తాదులు ,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నరసింహులు,సీతాపతి, నారాయణ చారి, విశ్వనాథ్, సలాం సాబ్, రామలింగారెడ్డి, విజయ్ రెడ్డి, బాలు,అవినాష్, కేశవరెడ్డి, మంజునాథ్,హరి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం: ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన, అనుబంధ కమిటీల కార్యవర్గాలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం పార్టీ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ప్రకటించారు. చిత్తూరు నగరంలోని లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, ఇతర కమిటీ సభ్యుల చర్చల అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల, చిత్తూరు రూరల్ మండలం, చిత్తూరు నగర పాలక టిడిపి ప్రధాన, అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ప్రకటించారు. నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు రాంప్రసాద్ రెడ్డి, శ్రీధర్ వర్మ, రెడ్డప్ప, గిరినాయుడు పాల్గొన్నారు. గుడిపాల మండల అధ్యక్షులుగా సుబ్బానాయుడు, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం, ఇతర కమిటీ సభ్యులను ప్రకటించారు. చిత్తూరు రూరల్ మండల అధ్యక్షులుగా రఘు, ప్రధాన కార్యదర్శిగా స్వామినాథన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్తూరు నగరపాలక సంస్థ అధ్యక్షుడుగా నరేష్, ఉపాధ్యక్షులుగా వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పచ్చయ్యప్ప, యువత అధ్యక్షుడిగా గోకుల్, తెలుగు మహిళా అధ్యక్షులుగా నళిని తీరుకుమరన్ ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం కృషి చేయాలని, పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు సీఆర్ రాజన్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

పరిష్కారంలో అలసత్వం చేయకండి

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పిని, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్ఆర్.రాజశేఖర రాజు, డిటిసి డిఎస్పీ జె.రాంబాబుని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 32 ఫిర్యాదులు అందాయి.చీటింగ్ 1, సైబర్ క్రైమ్ 1, కుటుంబ తగాదాలు 8, వేధింపులు 1, భూ తగాదాలు 11, డబ్బు తగాదాలు 5, చిన్న గొడవలు 3, ఆస్తి తగాదాలు 2 ఉన్నాయి.

అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

కమిషనర్ పి నరసింహ ప్రసాద్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజాఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నగరపాలక పరిధిలోని పలువురు తమ సమస్యలపై వినతులు సమర్పించగా సదరు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సమస్యలు పరిష్కరించాలని, పరిష్కరించిన సమస్యలపై సకాలంలో నివేదికలు సమర్పించాలన్నారు. సోమవారం నాటి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఇంజనీరింగ్ 4, రెవెన్యూ 4, పబ్లిక్ హెల్త్ 1, పింఛను 1 ఒక్కొక్కటి చొప్పున మొత్తం 10 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసిపి నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న చిత్తూరు నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పింఛను సొమ్ములను అప్పుడు.. ఇప్పుడు.. పెంచింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సోమవారం నగరపాలక పరిధిలో 22వ వార్డు తేనబండ, శ్రీనివాస నగర్‌లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను సొమ్ములను పంపిణీ చేశారు. మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

రామకుప్పం: మండల పరిధిలోని చెల్దిగానిపల్లి, బైపరెడ్డిపల్లి, జోగిండ్ల, వర్దికుప్పం, రాజుపేట, రామకుప్పం, తదితర గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, అత్తికుప్పంలో ఎంపీటీసీ అరుణ జ్ఞాన శేఖర్ రెడ్డి, కూటమి నేతలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు.

సోమల: సోమల పంచాయతీ అడుసుపల్లి గ్రామానికి చెందిన చెన్నమ్మ మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యుల సలహా మేరకు చిత్తూరులో తన కుమారుడి వద్ద బెడ్ రెస్ట్ తీసుకుంటున్న కారణంగా ఆమెకు వృద్ధాప్య పింఛను అందజేసేందుకు డిజిటల్ అసిస్టెంట్ మణికంఠ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు సోమవారం చిత్తూరుకు వెళ్లి ఆమెకు నేరుగా పింఛను అందజేశారు.

కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వేకువజాము నుండే ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్ అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో పెన్షన్ల పంపిణీ ఏ విధంగా జరుగుతుందని కమిషనర్ ఆరా తీశారు. కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలంలోని యామనూరు, యామకానపల్లి గ్రామపంచాయతీలో సోమవారం ఏపిఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అరుణాచలం, క్లస్టర్ ఇన్‌చార్జ్ బాలాజీ పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పురపాలక సంఘం పరిధిలోని గంటావూరు, గాంధీ నగర్, కాకాతోపు వార్డుల్లోని దివ్యాంగులు, వైద్య అనారోగ్య సంబంధిత పెన్షన్లను మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి ఇంటివద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈనెల మొత్తంగా పెన్షన్లు 4537కు గాను 4284 మంది లబ్ధిదారులకు 94.42శాతం తో పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.

పలమనేరులో..

బసవతారకం హాస్పిటల్ ఆధ్వర్యంలో..

కేన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి- శాంతిపురం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు కుప్పం నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సంచార కేన్సర్ స్క్రీనింగ్ వాహనంలో పరీక్షలను నిర్వహిస్తున్నట్లు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ వైద్య బృందం తెలిపారు. ఇందులో భాగంగా శాంతిపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కేన్సర్ స్క్రీనింగ్ వాహనంలో సుమారు 350మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కేన్సర్ బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తలను వివరించారు. కేన్సర్‌ను అశ్రద్ధ చేయరాదని తొలిదశలోని గుర్తించి వైద్యం చేయించుకోవాలని తెలిపారు. హాస్పిటల్ వైద్య సిబ్బంది నాయకులు విశ్వనాథ్ నాయుడు, ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి, చంద్ర, గోపాల్, రాజేంద్ర పాల్గొన్నారు.

సీఎంగా చంద్రబాబు పాలన భేష్

ఎమ్మెల్యే అమర్‌నాథ్ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు

ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి ఆదివారానికి 30 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సోమవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజన్ నాయకులుగా రాణించారని గుర్తు చేశారు. మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సీఎంగా 30కి పైగా కీలకమైన పథకాలు, కార్యక్రమాలతో ఎన్నో సంస్కరణలను ఆయన తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గొప్ప దార్శనికత ఉన్న ఆయన నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

మండల కురుబ సంఘం అధ్యక్షులుగా ఎంసీ కృష్ణప్ప

ప్రజాశక్తి- వి కోట

వీకోట మండల నూతన కురుబ కులసంఘాన్ని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగభూషణం నేతృత్వంలో ఎంపిక చేశారు. సోమవారం వీకోటలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో జరిగిన సమావేశంలో మండల కురుబ కుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా దొడ్డిపల్లికి చెందిన ఎంసి.కృష్ణప్ప, ఉపాధ్యక్షులుగా యాలకులు చెందిన శంకరప్ప, ప్రధాన కార్యదర్శిగా కమ్మేపల్లికి చెందిన ఎస్.అమర్ గౌడ్, కోశాధికారిగా బెల్లకుంటకు చెందిన కె.అమర్నాథ్ గౌడ్, గౌరవాధ్యక్షులుగా బిసి.పల్లి చెందిన జయప్ప చింతమాకులపల్లి చెందిన రాధాకృష్ణ గౌడు, మండల యూత్ అధ్యక్షులుగా వెంకటపల్లి చెందిన సురేష్‌లను ఎంపిక చేశారు. నాయకులు విశ్వనాథ్, బలరాం, జయరామే గౌడు, ఈశ్వర్, మూర్తి, ఉమాపతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

తహసిల్దార్ లోకనాథ పిల్లై

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అర్జీలతో వచ్చిన ప్రజల నుంచి తహసీల్దార్ లోకనాథ పిల్లై అర్జీలను స్వీకరించారు. త్వరగా సమస్య పరిష్కారం చేయాలని తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం వచ్చి సమస్యలతో మ్యుటేషన్ 4, రేషన్ కార్డ్ 2 , హౌసింగ్ 1, దారి సమస్యలపై 3, ఎఫ్ లైట్ పిటిషన్లు మూడు అర్జీలతో కలిసి మొత్తం 13 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఇందులో 4 సమస్యలు అక్కడిక్కడే పరిష్కారం కాగ మిగిలినవి దశలవారీగా పరిష్కారం చేయబడుతాయని తెలిపారు.

స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

ఐరాలలో..

ప్రజాశక్తి- ఐరాల: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియను పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని వి.ఎస్.అగ్రహారం వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల పంపిణీలో గతంలో చోటుచేసుకున్న అక్రమాలను అరికట్టే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని కూటమి ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫింఛన్లు పంపిణీ చేశారు. మండలం అధ్యక్షులు హరిబాబు నాయుడు, గిరిధర్ బాబు, శేషాద్రి నాయుడు, సుధాకర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం మండలంలోని మాంబేడు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి సభ్యులు బండి గోవర్ధన్ రెడ్డి డీలర్ లలిత కుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు.

గుడిపల్లి మండలం కుప్పిగానిపల్లి గ్రామపంచాయతీలో నూతన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్.మణిరత్నం ప్రారంభించి ప్రజలకు కార్డులు పంపిణీ చేశారు. కడా చైర్మన్ సురేష్ బాబు, మండలాధ్యక్షులు బాబు నాయుడు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలం ఎంపీడీవో కార్యాలయం, పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, తహశీల్దారు అమర్నాథ్, ఎండిఓ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఆర్ ఇబ్రహీం ఖాన్ పాల్గొన్నారు.

శాంతిపురం మండలం పెద్ద బొమ్మనపల్లి గ్రామంలో తహశీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి వాటి వలన ప్రయోజనాలు వివరించారు. ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి, గోపాల్, రమేష్ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

దేశం గర్వించదగ్గ నేత 'చంద్రబాబు'

కుప్పంలో టిడిపి శ్రేణులు సంబరాలు

ప్రజాశక్తి- కుప్పం: సంక్షేమం అభివృద్ధి నినాదంతో ప్రజల వద్దకు పాలనతో అనేక సంస్కరణలను చేపట్టి భారతదేశం గర్వించదగ్గ నేతగా చంద్రబాబు ఎదిగారని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30ఏళ్ల పూర్తయిన నేపథ్యంలో సోమవారం కుప్పంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మునిరత్నం మాట్లాడుతూ.. కుప్పం నుండి 8 సార్లు గెలుపొందిన చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని అయితే రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండుసార్లు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారన్నారు.

రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి- వీ కోట: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులను చేస్తోందని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. వి.కోట మండలంలోని గోనుమాకులపల్లి గ్రామపంచాయతీలో సోమవారం నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో "క్యూ ఆర్ కోడ్ పోస్టర్" పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గతంలో రైతన్నలకు తోడుగా ఉండేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పలమనేరు నియోజకవర్గంలో 88 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ప్రతి అవసరాన్నీ తీర్చి గ్రామీణ ప్రాంత రైతులకు సేవలందించాయన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవస్థలు పడుతున్నారని, రవాణా ఖర్చుతో పాటు సమయం కూడా వృథా చేస్తున్నారని రైతన్నలు మండిపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి మండల అధ్యక్షులు యువరాజ్, వైస్ ఎంపీపీ తమీమ్ ఖాన్ పాల్గొన్నారు.

నేత్రదానం పక్షోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న జాతీయ అంధత్వ నివారణ, దృష్టిలోప నివారణ కార్యక్రమం కింద సోమవారం నేత్రదాన పక్షోత్సవాల బ్యానర్, వాల్‌పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజల అవగాహన నిమిత్తమై ఆగస్టు నెల 25వ తేది నుంచి ఈనెల 8వ తేది వరకు అవగాహన కార్యక్రమాలు జరుపబడునని తెలిపారు. 'నేత్రదానం చేయండి, ఇద్దరూ అందులకు చూపు నివ్వండి' నినాదంతో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. మరణానంతరం కళ్ళు నశించి పోకూడదు, కళ్ళను అందులకు చూపు నిమిత్తమై ముందస్తుగా దానం చేయాలన్నారు. మరణించిన తర్వాత 6 నుంచి 8 గంటల వరకు మీ నేత్రాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నేత్రదానం పవిత్రమైన బాధ్యతగా పాటించాలని, నేత్రదాన దాతలకు, నేత్ర గ్రహీతలకు వెలకట్ట రాదని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ అర్చిత, పారామెడికల్ ఆప్తమిక్ అధికారులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలి

ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గౌడ కులస్తులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో 10 శాతం మద్యం షాపులను కేటాయించినట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. సోమవారం మండలంలోని వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చిత్తూరు బీసీ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు బుస నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మద్యం షాపులు గౌడ కులస్తులకు కేటాయించే అందులో కల్లుగీత కార్మికులకు పది శాతం మద్యం దుకాణాలను కేటాయించి వారి ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దోహదపడుతున్నదని, గౌడ కులస్తులంతా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులుగా ఉండడం వలన దీనిని సాధించుకోగలిగారని తెలిపారు. మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్, కార్యదర్శి జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

చరిత్ర పుటల్లోకి 'పోస్ట్‌బాక్స్'

'లేఖ'లు లేవిక..!

కాలగర్భంలోకి.. 'ఉత్తరాల' కథలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పోస్ట్‌బాక్స్' ఇక గత కాలపు తీపిగుర్తుగానే మిగిలిపోనుంది.. ఎందరో ప్రేమికులకు వారధిగా, అక్కచెల్లెళ్ల, తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు పెన్నిధిగా ఉండేది.. నూతన సంవత్సరం వచ్చిందంటే పోస్ట్‌మెన్ తీసుకొచ్చే 'గ్రీటింగ్' కార్డుల కోసం లక్షలాది కళ్లు ఎదురుచూసేవి.. ఇపుడంటే స్మార్ట్‌ఫోన్ వచ్చి వాట్సాప్‌లు, టెలిగ్రామ్‌లు వచ్చాయి కాని, అప్పట్లో దూరాన ఉన్న బంధువుల క్షేమ సమాచారం తెలుసుకోవాలంటే 'లేఖ'ల్లోనే.. 'ప్రియతమా.. నువ్వచట కుశలమా.. నేనిచట కుశలమే', ఉభయ కుశలోపరి, ప్రియాతి ప్రియమైన, గౌరవనీయులైన అంటూ లేఖల్లో సంభోధనలూ కాలగర్భంలో కలిసిపోనున్నాయి. స్మార్ట్ ఫోన్ వచ్చి 'హాయ్...బాయ్' అంటూ ఇన్‌ల్యాండ్ కవర్, కార్డు, ఎన్వలప్ కవర్లను దూరం చేసింది. ప్రస్తుత తరానికి 'పోస్ట్‌బాక్స్' అనేది ఒకటుండేదట అని చెప్పుకోవడానికే మిగిలి ఉంది. సెప్టెంబర్ 1 నుంచి పోస్ట్‌బాక్స్‌లను తొలగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో 185 ఏళ్ల చరిత్ర కాలగర్భంలో కలిసిపోనుంది. అపుడపుడు ఉద్యమకారులు సైతం 'పోస్టుకార్డు' ఉద్యమాన్ని ఈ పోస్టుబాక్స్‌ల ద్వారానే సిఎంలకు, పిఎంలకు పంపేవారు కదా..